అధ్వానంగా డబుల్ ఇళ్ల రహదారి

- బురద గుంతల రోడ్డు
- పట్టించుకోని అధికారులు
- ప్రజావాణిలో విన్నవించినా స్పందించని అధికారులు


ఇబ్రహీంపట్నంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు వెళ్లే దారిలో ఒర్రెలో పారుతున్న నీరు

ఇబ్రహీంపట్నం: బురద గుంతల రోడ్డుతో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు వెళ్లే కాలనీవాసులు తిప్పలు పడుతున్నారు. మండల కేంద్ర శివారులో 41 ఇళ్ల నిర్మించేందుకు నిధులు మంజురు కాగా.. జూన్ 9, 2017న అప్పటి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత శంకుస్థాపన చేశారు. ఇళ్ల నిర్మాణాలు నత్తన డకన పూర్తి కాగా.. ఏప్రిల్ 20, 2022న జిల్లాపరి షత్ మాజీ చైర్మన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారు లకు అందజేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా.. కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మిం చారు. పూర్తిస్థాయిలో వసతులు కల్పించలేదు. 2 సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులోని ధర్మసాగల్‌కాలనీలో ఇళ్లను నిర్మిం చగా.. ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కాలనీ వరకు వెళ్లేం దుకు సరైన రోడ్డును నిర్మించలేదు. పెద్దపెద్ద బురద గుంతలతో రోడ్డు ఉండటంతో.. కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. కాలనీకి సమీ పంలోనే ఒర్రె నీళ్లు ప్రవహిస్తుండటంతో.. కాల నీవాసులు, మహిళలు, పిల్లలు ఒర్రె దాటి వెళ్లేం దుకు ఇబ్బంది పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీ వరకు సీసీ రోడ్డు గానీ, బీటీ రోడ్డు గానీ వేయకపోవడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. పంచాయతీ అధి కారులకు పైపులు వేసి కల్వర్టును నిర్మించాలని కాలనీవాసులు పలుమార్లు విన్నవించినా పట్టించు కునే నాథుడే లేడు. కాలనీకి వచ్చే దారిలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధి దీపాలను అమ ర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈనెల 1న తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వా ణిలో కల్వర్టు నిర్మించాలని విన్నవించినా.. ఇప్పటి వరకు ఒక్క అధికారి కూడా స్పందించలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కల్వర్టు నిర్మించాలి



డబుల్ బెడ్‌రూం ఇళ్లకు వచ్చే దారిలో ఒర్రె నుంచి నిత్యం నీళ్లు అధికంగా ప్రవహిస్తుండ టంతో తిప్పలు పడుతున్నం. పైపులు వేసి కల్వర్టును నిర్మిం చాలని పలుసార్లు అధికారు లకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. అధికా రులు వెంటనే స్పందించి కల్వర్టు నిర్మించాలి.

– నెలకట్ల రాజు, కాలనీవాసి, ఇబ్రహీంపట్నం

భయపడుతున్నం..



ఒర్రె వద్ద నిత్యం అధికంగా నీళ్లు ప్రవహిస్తుండటంతో.. పని నిమిత్తం నీళ్ల నుంచే దాటాల్సిన పరిస్థితి. ఒక్కోసారి నీళ్లు ఎక్కువగా వస్తే భయపడుతున్నం. పిల్ల లను నీళ్ల నుంచి దాటిస్తున్నం. కల్వర్టును నిర్మించి గుంతల రోడ్డును బాగు చేయాలి.

– వెలుముల నవ్య, కాలనీవాసి,

నిధుల్లేక..



గ్రామ పంచాయతీలో నిధు ల్లేక పైపులు వేసి కల్వర్టును నిర్మించలేకపోతున్నాం. నిధులు రాగానే పైపులు వేసి కల్వర్టును నిర్మించి బురద గుంతల రోడ్డును బాగు చేస్తాం. వీధి దీపాలను కూడా అమర్చుతాం.

– రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ఇబ్రహీంపట్నం


జగ్గాసాగర్‌-కొండ్రికర్ల మధ్య అధ్వానంగా తయారైన రోడ్డు

రోడ్లు గుంతలమయం


గొల్లపల్లెలో జలమయమైన రహదారి

మెట్‌పల్లిరూరల్: జగ్గాసాగర్‌-కొండ్రికర్ల రోడ్డు అధ్వానంగా తయారైంది. దశాబ్దాల క్రితం వేసిన రహదారి పూర్తిగా చెడిపోవడంతో రాకపోకలకు జనం ఇబ్బంది పడుతున్నారు. వర్షం నీరు రహ దారిపై గుంతల్లో చేరడంతో పూర్తిగా బురదమ యంగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికా రులు దృష్టి సారించి రహదారి బాగు చేయిం చాలని వాహనదారులు కోరుతున్నారు.

పెగడపల్లి: నామాపూర్ శివారు గ్రామమైన గొల్లపల్లె రహదారి చిన్నపాటి వర్షాలకే జలమ యమవుతోంది. రహదారిపై నీరు నిలుస్తుం డటంతో మోకాలి లోతు నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తోందని కాలనీవాసులు పేర్కొం టున్నారు. గతంలో రోడ్డుపై నిలిచిన వరద నీరు మురుగు కాల్వలోకి వెళ్లేవి. వరద నీరు పొలం లోకి వస్తుందన్న కారణంతో ఓ రైతు మురుగు కాల్వను పూడ్చివేయడంతో ఈ పరిస్థితి నెలకొం దని కాలనీవాసులు చెబుతున్నారు.

కుంగిన తాత్కాలిక రోడ్డు


కుంగిన వేములవాడకు వెళ్లే ప్రధాన రోడ్డు

మేడిపల్లి: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని రాజలింగంపేట-దేశాయిపేట తాత్కాలిక రోడ్డు కుంగి భారీ వాహనాల రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం కురిస్తే రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయే అవకాశం ఉంది. గతే డాది కురిసిన భారీ వర్షాలకు దేశాయిపేట-రాజలిం గంపేట రోడ్డు, శివయ్యచెరువు కట్టతెగి, రోడ్లు, పం ట పొలాలు కొట్టుకపోయాయి. వర్షాలకు భీమారం -వెంకట్రావుపేట రోడ్డు, కమ్మరిపేట బ్రిడ్జి వద్ద రోడ్డు తెగిపోయే అవకాశం ఉంది. వెంకట్రావుపేట- ఒడ్యాడ్ రోడ్డు, రాగోజీపేట వద్ద కోతకు గురవుతోం ది. రంగాపూర్ కెనాల్ మూల మలుపు వద్ద డబుల్ రోడ్డు సైడ్‌వాల్ కోతకు గురై ప్రమాదాలు జరిగే అవ కాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

జోరు వానతో చెరువులకు జలకళ


నిండుకుండలా పెగడపల్లి యాపల్ చెరువు


మత్తడి దూకుతున్న పెగ్గెర్ల ఊర చెరువు

రాయికల్/సారంగాపూర్/పెగడపల్లి/మల్లాపూర్ /ఇబ్రహీంపట్నం: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుంటలు, చెరువు లు నిండితుండగా, వాగులు పారుతున్నాయి. సారంగాపూర్‌లో 7.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రోల్లవాగు నీటి మట్టం 10 అడుగు లకు చేరింది. పెగడపల్లిలో 58.2 మీమీ వర్షపాతం నమోదైంది. మల్లాపూర్‌లో 13.02సెం.మీ వర్ష పాతం కురిసింది. దీంతో మండలంలో పలు కుం టలు, చెరువులు నిండి పొండి పొర్లుతున్నాయి. పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇబ్రహీంప ట్నం మండలంలో 139 మిల్లిమీటర్ల వర్షపాతం, రాయికల్‌లో 88 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

కథలాపూర్: మండలంలో రెండు రోజులుగా కురు స్తున్న వర్షాలకు పెగ్గెర్ల శివారులోని ఊర చెరువు, పోసానిపేటలోని ఎల్లమ్మ చెరువు మత్తడి దుంకుతు న్నాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. ముసురుతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితులున్నాయని ప్రజలు అంటున్నారు.

చిత్రకళా యాత్రికుడికి సన్మానం


యాత్రికుడిని సన్మానిస్తున్న కళా మండలి సభ్యులు

మల్యాల: కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యాత్ర చేపట్టిన చిత్రకారుడు పోచం ఏల్పులను మల్యాల శ్రీ భక్త మార్కండేయ నాటక కళా మం డలి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. భార తదేశంలోని 9 శక్తి పీఠాలు,8 జ్యోతిర్లింగాలు, 28 రాష్ట్రాల్లో 30,700 కిలోమీటర్లు 2410 రోజులు యాత్ర చేపట్టానని వివరించారు. కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ నాటక కళా మండలి సభ్యు లు బోగ గోవర్ధన్, రాగుల రవీందర్, పన్నాటి సం తోష్, బండారి అశోక్, గుండేటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్తే చర్యలు తీసుకుంటాం


మత్తడి చెరువును పరిశీలిస్తున్న ఎస్సై

మల్యాల: భారీ వర్షాలకు చెరువుల్లోకి భారీ వరద నీరు చేరుతోందని, చేపలు పట్టేందుకు చెరువుల వద్దకు వెళ్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేశ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మత్తడి చెరు వును ఆదివారం ఆయన సందర్శించారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుం టల్లోకి భారీగా వరదనీరు చేరుతోందని, చెరువుల్లో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రాణాలమీదకు తెచ్చుకోకూ డదని సూచించారు. ఆయన వెంట హెడ్‌కానిస్టేబుల్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు అందని రెయిన్ కోట్లు


కవర్లు పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

రాయికల్: పట్టణంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ అధికారులు రెయిన్‌కోట్లు అందించకపోవడంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నానుతూ చెత్త సేక రిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కమిషనర్ చిరంజీవి, కార్మికులకు రెయిన్‌కోట్లు, చేతులకు గ్లౌజులు అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు


పొలాస ఆలయంలో భక్తుల పూజలు


వెల్లుల్లలో యజ్ఞం నిర్వహిస్తున్న అర్చకులు

జగిత్యాలరూరల్/ మెట్‌పల్లి/మెట్‌పల్లిరూరల్ /కోరుట్ల రూరల్/కథలాపూర్/ రాయికల్: గురు పౌర్ణమి వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామ శివారులోని సహస్ర వేయి లింగాల దేవాలయంలో, సాయిబాబా ఆలయంలో, మెట్ పల్లి పట్ట ణంలోని సాయిబాబా ఆలయంలో, వెల్లుల్ల లోని ఓంకార దత్తాత్రేయ ఆలయం లో,రాయికల్ మండలం ఇటిక్యాల, కట్కాపూర్ లోని ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కోరుట్ల మండలం అయిలాపూర్‌లో ఆరె కటికె సంఘం ఆధ్వర్యంలో ధర్మ వ్యాధుని జయం తిని నిర్వహించారు.ఈ సందర్భంగా అధిక సం ఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశా రు. సాయినాథునికి ప్రత్యేక పూజలు, అభిషే కాలు చేశారు. పలు చోట్ల భక్తులకు అన్నదానం చే శారు. కార్యక్రమాల్లో భక్తు లు, నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురి: శ్రీలక్ష్మీనృసింహస్వామి అనుబంధ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆది శంకరాచార్యులు, శారదాంబలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సాయి శివ బాలాజి మందిరంలో స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించారు. గురు పూజోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్కృతాంధ్ర కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ ప్రభాకర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కొరిడె విశ్వనాథశర్మ, నరహరిశర్మ తదితరులను సన్మానించారు.

వెల్గటూర్ : గురుపూజోత్సవం సందర్భంగా వెల గటూర్ మండలం కిషన్‌రావుపేట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద హర్ష, శ్రీహర్ష జూనియర్ కళాశాలల యాజమాన్యం కళాశాల అధ్యాపకు లకు శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు.

డబ్ల్యూజేఐ సమావేశం


కరుణాకర్, ప్రమోద్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

జగిత్యాలటౌన్: భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎం ఎస్) అనుబంధ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) జగిత్యాల శాఖ ఏర్పాటు కోసం ఆదివారం సీనియర్ జర్నలిస్టు లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర నాయకుడు తాడూరు కరుణాక ర్, ప్రమోద్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లా డారు. దేశంలోనే అతి పెద్ద కార్మిక సంఘం బీఎం ఎస్ అనుబంధంగా జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులందరూ ఒక కుటుంబంగా భావిస్తూ వారి న్యాయమైన హక్కుల సాధనకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు టీవీ సూర్యం, కందుకూరి శశిధర్, సంపూర్ణచారి, వేణుగోపాల్, రాజేందర్ రెడ్డి, జహీరుద్దీన్, జిల్లా సత్యం, సత్యనారాయణ, రాజేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీరు వెళ్లేందుకు చర్యలు


వర్షపు నీటిని తీయిస్తున్న అధికారులు

కోరుట్ల: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో వీర బ్రంహేంద్ర స్వామి ఆలయ సమీపంలో వర్షపు నీటిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు ఆదివారం చర్యలు చేపట్టారు. కాలనీలో మట్టి రోడ్లు కావటంతో నీళ్లు గుంతల్లో నిలిచాయి. దీంతో మున్సిపల్ అధికారులు జేసీబీ సాయంతో నీళ్లు వెళ్లేందుకు కాలువ తీసి గుంతల్లో నిలిచిన వర్షపు నీళ్లు తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



సారంగాపూర్: మండలం లోని అర్పపల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాల య్యాయి. ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామానికి చెందిన దుంపటి అశోక్ తన ద్విచక్రవాహనంపై అర్పపల్లిలో ఎరువుల బస్తాలు కొనుగోలు చేయడానికి వస్తు న్నాడు. అదే సమయంలో జగిత్యాల రూరల్ మండ లం అనంతారం గ్రామానికి చెందిన తిప్పర్తి అనిల్ చారి అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై జగిత్యాల వైపు వెళ్తుండగా, అనిల్ చారి తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా ఎదురుగా వచ్చి వాహ నాన్ని ఢీకొట్టడంతో అశోక్‌కు తలకు బలమైన గాయాలయ్యాయి. అశోక్‌ను ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు. అశోక్ భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనిల్ చారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విరిగిన భారీ వృక్షం


రహదారిపై విరిగిపడిన భారీ వృక్షం

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల -విట్టంపేట మధ్యలో రహదారిపై ఓ భారీ వృక్షం విరిగి పడింది. భారీ వృక్షం విరగడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పోలీసులు,పంచాయతీ అధికారులు రహదారిపై పడిన చెట్టును తీసివేయించారు.

రైతు కుటుంబానికి పరామర్శ

కథలాపూర్: మండలంలోని దుంపేట గ్రామానికి చెందిన సురకంటి నర్సారెడ్డి అనే రైతు గుండెపోటు తో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆదివారం పరామ ర్శించారు. నర్సారెడ్డి మృతదేహానికి నివాళి అర్పిం చి కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల రూరల్: మండలంలోని మోహన్‌రావు పేట, వెంకటాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మోహన్‌రావుపేట, గుమ్లాపూర్ వెంకటాపూర్, చిన్నమెట్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ నాయక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కథలాపూర్: మండలంలోని పోతారంలో ఆదివారం విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెం దినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెం దిన పాలెపు జల అనే రైతుకు చెందిన గేదె గడ్డి మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధితురాలు జల తెలిపారు. రూ. 50 వేలు విలువ గల గేదెను కోల్పోయామని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

హిందూవాహిని సంఘటన మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా సౌజన్య

మెట్‌పల్లి: హిందూవాహిని సంఘటన మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన పుల్లా సౌజన్యను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షురాలు భార్గవిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని సౌజన్య తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈత చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

కథలాపూర్: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన ముంజ దశాగౌడ్ అనే గీత కార్మికుడు ఆదివారం ఈత చెట్టుపై నుంచి జారిపడినట్లు గ్రామస్తులు తెలిపారు. దశాగౌడ్ కల్లు గీసేందుకు ఈత చెట్టు ఎక్కగా, ప్రమాదవశాత్తు జారిపడి ఎడమ చేతికి, ఎడమ వైపు తీవ్రగాయాలైనట్లు పేర్కొన్నారు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఆస్ప త్రికి తరలించినట్లు బాధిత కుటుంబసభ్యులు తెలిపారు.


ఘనంగా పోచమ్మ బోనాలు

ధర్మపురి: పట్టణంలో దుర్గమ్మ కాలనీలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనం గా నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు నూతన పట్టు వస్త్రాలు ధరించి బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. చల్లంగా చూడాలని వేడుకుంటూ అమ్మ వారికి నైవేద్యాలు సమర్పించారు.

క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


బతికపల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

పెగడపల్లి: ప్రభుత్వం రుణమాఫీ చేయడం హర్షనీయమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యద ర్శి తాటిపర్తి శోభారాని అన్నారు. మండలం లోని బతికపల్లిలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం పంట రుణాల మాఫీపై రైతు లను మోసం చేసిందని విమర్శించారు. ఎన్నిక ల్లో రైతులకిచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి రైతులకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణహరి, నాయకులు మల్లేశంగౌడ్, సుధీర్, గంగారాజం , గంగారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, మహేశ్, రవి, శ్రీనివాస్, మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలు వినియోగించు కోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన 53 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆదివారం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారు లకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, పలువురు నాయకులు ఉన్నారు.

నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కోరుట్లరూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు క్యాంపు కార్యాలయ కార్యదర్శి ఆదివారం ప్రకటనలో తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


డ్రెయినేజీని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాలటౌన్: భారీ వర్షాలతో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని జగిత్యాల బల్దియా చైర్‌ప ర్సన్ అడువాల జ్యోతి పట్టణ ప్రజలను కోరారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లకు దెబ్బతిన్న బైపాస్ రోడ్డులోని ప్రధాన డ్రెయినేజీని ఆదివారం పరిశీలించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ వర్షాల ముప్పు పొం చి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండా లని కోరారు. వర్షాలతో దెబ్బతిన్న బైపాస్ రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో బండ శంకర్, అడువాల లక్ష్మణ్ ఉన్నారు.

కిరాణ వర్తకులు సేవా రంగంలో ముందుండాలి


ప్రమాణస్వీకారంలో చైర్మన్ హన్మాండ్లు

రాయికల్: కిరాణ వర్తకులు వ్యాపార రంగంతో పాటు, సామాజిక సేవా రంగంలో ముందుం డాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. ఆదివారం నిర్వహించిన కిరాణ వర్తక సంఘం ప్రమాణ స్వీకారంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతనంగా ఎన్నికై న అధ్యక్షుడు ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నరసెట్టి మహేశ్, కోశా ధికారి సిద్దంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అనం తుల సంపత్, రంజిత్, సంయుక్త కార్యదర్శిగా చౌదారపు లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో గండ్ర రమాదేవి, సిం గిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్లు, వ్యాపారులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలివ్వండి

జగిత్యాలటౌన్: వీఆర్‌ఏల వారసులైన తమకు అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు ఇప్పిం చాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీని కలిసి వినతిపత్రం అందించారు.